ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 13, ఫిబ్రవరి, 2015

నాగార్జునసాగర్ వద్ద ఉద్రిక్తలు తగ్గించడానికి సమస్యను సానుకూలంగా పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేసిఆర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. నాగార్జునసాగర్ వద్ద పరిస్థితిని చెప్పారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి కేసిఆర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి తమకు ఏలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. నాగార్జునసాగర్ వద్ద తమ పోలీసులను వెంటనే ఉపసంహరించుకొంటామని కూడా చంద్రబాబుకు హామి ఇచ్చారు. ఉద్రిక్తలకు దారి తీసిన పరిస్థితులను సమీక్షించుకోవలసిన అవసరం ఉందని, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కూడా కేసిఆర్ సూచించారు. శనివారం ఉదయం సమావేశం అవుదామని ప్రతిపాదించారు. దీనికి చంద్రబాబు కూడా అంగీకారం తెలిపారు. ఆ తరువాత కేసిఆర్ గవర్నర్ నరసింహన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. నాగార్జునసాగర్ వద్ద పరిస్థితిని, వివాదానికి దారితీసిన పరిస్థితులను, చంద్రబాబుతో జరిపిన సంభాషణల సారాంశాన్ని వివరించారు. శనివారం ఉదయం రాజ్‌భవన్‌లోనే చర్చించుకుందామనే ప్రతిపాదనను కూడా గవర్నర్‌కు చెప్పారు. దీనికి గవర్నర్ కూడా అంగీకరించారు. శనివారం ఉదయం పది గంటలకు రాజ్‌భవన్‌లో సమావేశానికి గవర్నర్ ఏర్పాట్లు చేశారు. నాగార్జునసాగర్ వద్ద సంయమనం పాటించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ పోలీసు అధికారులను ఆదేశించారు. తాజా పరిస్థితులపై నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావుతో క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు.

-----------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం